క్లుప్తంగా

పారిశుద్ధ్య పనులు చేపట్టండి



అయిజ: మున్సిపాలిటీలోని అన్ని కాలనీల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 18వ వార్డులో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం లోపించిన పరిసర ప్రాంతాలను గమనించి వాటిని పరిశుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

విద్యార్థుల నైపుణ్యంపై శ్రద్ధ అవసరం



ఉండవెల్లి: మండలంలోని బొంకూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఎంఈఓ శివ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం సరైన సమయంలో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.

పంచాయతీ కార్మికులకు సన్మానం

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని కోదండాపురంలో శుక్రవారం పంచాయతీ కార్మి కులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్, జీపీలో విధులు నిర్వహిస్తున్న బీచుపల్లి, కృష్ణ, బీసన్న, చంద్రన్న, జయంతిని సర్పంచ్ ఓబు సుంకన్న, ఎంపీటీసీ యుగంధర్‌రెడ్డి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

ఇటిక్యాల ఎస్‌ఐకు..




ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్‌బాబు ఇటీవల జడ్చర్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం ఎర్రవల్లి ఔట్ పోస్టులో ఆయనను కలిసి పూలమాలలు వేసి సత్కరించారు. కార్యక్రమంలో దశరథం సాగర్, కృష్ణసాగర్, వెంకటేష్ యాదవ్, అనిల్, శేఖర్, మనోహర్ ఉన్నారు.

నందిన్నె హెచ్‌ఎంకు..



కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మహేష్ బదిలీపై బిజ్వారంకు వెళ్తున్నందుకు శుక్రవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రెడ్యానాయక్, ఉపాధ్యాయులు నర్సింహులు పాల్గొన్నారు.

టెలిఫోన్ అడ్వయిజరి కమిటీ సభ్యుడిగా అశోక్



అయిజ: పట్టణానికి చెందిన జలగరి అశోక్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా టెలిఫోన్ అడ్వయిజరి కమిటీ మెంబర్‌గా నియామకమయ్యారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు శుక్రవారం జిల్లా టెలికాం కార్యాలయంలో టెలికాం ఆఫీసర్ లక్ష్మీకాంత్ ద్వారా ఆయన స్వీకరించారు. బీఎస్ఎన్ఎల్ సమస్యల పరిష్కారంకు నిరంతరం కృషి చేస్తానని అశోక్ తెలిపారు.

కొనసాగుతున్న ప్రయోగ పరీక్షలు

మానవపాడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జువాలజీ ప్రయోగ పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్స్‌పాల్ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీలో ఎంపీఎచ్‌డబ్ల్యూ విద్యార్థినులు, ద్వితీయ సంవత్సరం ఎంపీటీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించామన్నారు. 55మంది విద్యార్థులు ప్రాక్టికల్స్‌లో పాల్గొంటున్నారని, శనివారం ఫిజిక్స్ పరీక్ష ఉంటుందన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో చైల్డ్ వెల్ఫేర్ టీం ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, ఎంపీపీ బీసమ్మ, ఎంపీఓ పద్మావతి, వైస్ ఎంపీపీ దేవన్న, రవి, సరాగిని పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ప్రత్యేకాధికారులు



ముండ్లదిన్నెలో ప్రత్యేకాధికారిని సన్మానిస్తున్న నాయకులు



ఉండవెల్లిలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న అధికారులు

రాజోళి: మండలంలోని అన్ని పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు చేసినట్లు ఎంపీడీఓ గోవిందురావు శుక్రవారం తెలిపారు. రాజోళితో పాటు ఆయా పంచాయతీలకు వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులు తమ బాధ్యతలు చేపట్టారు. సర్పంచ్‌ల స్థానంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎంపీడీఓ తెలిపారు. శుక్రవారం ముండ్లదిన్నెలో ప్రత్యేకాధికారి డీటీ వెంకటరమణను స్థానిక కాంగ్రెస్ నాయకులు సన్మానించి, గ్రామంలోకి ఆహ్వానించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తీర్చడంలో చొరవచూపాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెద్దింటి నాగేష్, పక్కీరన్న, అంజి, మద్దిలేటి, మౌలాలి, చిన్న ఆనందం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం 16 గ్రామాలకు ప్రత్యేక అధికారులు విధులు చేరారని ఎంపీడీఓ రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని కొర్విపాడుకు ఏపీడీ నాగేంద్ర, మానవపాడుకు ఎంపీడీఓ రమణరావు, పల్లెపాడు, మద్దూరు ఎంపీఓ ఆంజనేయరెడ్డి, చెన్నిపాడు, చిన్నపోతులపాడుకి తహసీల్దార్ జుబేర్ మొహినుద్దీన్, అమరవాయికు డీటీ ధరణిషా, బోరవెల్లి, చండూరుకి వెటర్నరీ డాక్టర్ సతీష్, పెద్దఆముదాలపాడు, నారాయణపురానికి ఎంఈఓ శివప్రసాద్, కలుకుంట్ల, చంద్రశేఖర్‌నగర్‌కు మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, పెద్దపోతులపాడు, జల్లాపురంనకు మిషన్‌భగీరథ ఏఈ రాఘవేంద్ర విధుల్లో చేరారు.

సర్పంచ్‌లకు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని 16 పంచాయతీల సర్పంచ్‌ల పదవి ముగియడంతో శుక్రవారం వారిని సన్మానించారు. ఎంపీపీ బీసమ్మ, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, వైస్ ఎంపీపీ దేవన్న, సురవరం లోకేశ్వర్ రెడ్డి, నారాయణమ్మ, రేఖ, శ్రీలత, పవిత్ర, మహేశ్వరమ్మ, మద్దమ్మ, శేషన్‌గౌడ్, నరేందర్, నాగేష్, శివ నారాయణ, శివ రాములు, వీరుపాక్షరెడ్డి, బజారన్న తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీఓ జబ్బార్ తెలిపారు. మండలంలోని 28 పంచాయతీలకు ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శిలు సమన్వయంతో అభివృద్ధి పనులను చూస్తారని తెలిపారు. అల్వాలపాడుకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్‌బాబు, దోర్నాల, చిన్నపాడు, పారుచర్లకు ఎంపీడీఓ జబ్బార్, గుడ్డెందొడ్డి, మాల్‌దొడ్డి, ద్యాగదొడ్డి, ఉప్పేరుకు ఎంపీఓ కృష్ణమోహన్, జాంపల్లి, కోతులగిద్ద, కొత్తపాలెంకు తహసీల్దార్ వహీదా ఖాతున్, మార్లబీడు, ర్యాలంపాడుకు ఎంఈఓ సురేష్, ఎములోనిపల్లి, పెద్దపాడుకు అసిస్టెంట్ ఇంజినీర్ లక్ష్మయ్య, గార్లపాడు, వామనపల్లి, ఖమ్మంపాడు గ్రామాలకు ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ కార్తీక్, నీలహళ్లి, నాగర్‌దొడ్డి, నెట్టెంపాడుకు ఏఈఈ ఆర్‌డబ్ల్యూస్ పరమేష్, భీంపురం, చింతరేవుల, రేవులపల్లి గ్రామాలకు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ రాజేష్, బురెడ్డిపల్లి, ఓబులోనిపల్లికి వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత, ధరూరు, మన్నాపురం గ్రామాలకు ఇరిగేషన్ ఏఈ వినయ్‌కుమార్‌ను నియమించారు.

ఉపాధి హామీతో కుటుంబాల్లో వెలుగు



రాజోళిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధి కూలీలు

రాజోళి: ఉపాధి హామీ పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయని ఎంపీడీఓ గోవిందురావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం 19వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం రాక ముందు గ్రామాల్లో కూలీ పనులు లేక ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొనేవారు, ప్రస్తుతం ఏ విధంగా లబ్ధి పొందుతున్నారే అంశాలను ఆయన వివరించారు. ప్రస్తుతం గ్రామాల్లో వలసలు వెళ్లే కూలీలు లేరని, గ్రామాల్లోనే ఉపాధి హామీ పనులు మెండుగా లభిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వందరోజులు పని పూర్తి చేసుకున్న కూలీలను అధికారులు పూలమాల శాలువాలతో సన్మానించారు.

ఉండవెల్లి: ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు లభించాయని అడిషనల్ డీఆర్‌డీఓ నాగేంద్రం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన సందర్శించారు. ఉపాధి హామీ పథకం వార్షికోత్సవంలో భాగంగా నర్సరీలో కూలీలతో మాట్లాడారు. ప్రతి కూలీ ఉపాధి పనులను ఉపయోగించుకోవాలని సూచించారు. నర్సరీలో ప్రతి బ్యాగులో మొక్క పెంచాలని, హరితహారం సమయానికి పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. అనంతరం బస్వాపురంలో ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీఓ విజయ శంకర్, టీఏ రామచంద్రుడు, కార్యదర్శి దేవి దేవిక, కూలీలు, టీఏలు పాల్గొన్నారు.

అయిజ: ఉపాధి హామీ పథకంకు అర్హులైన కూలీలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సాయిప్రకాష్ కోరారు. శుక్రవారం మండలంలోని ఉప్పలలో వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఈసీ అశోక్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, కార్యదర్శి తులసికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మప్ప, కూలీలు పాల్గొన్నారు.



ఉండవెల్లిలో..



కొండాపురం నర్సరీలో..

కేటీదొడ్డి: ఉపాధి హామీ పథకం వార్షికోత్సవాన్ని శుక్రవారం మండలంలోని కొండాపురంలో నర్సరీ వద్ద ఘనంగా నిర్వహించారు. కూలీలు పని చేసే ప్రదేశంలో ఎంపీడీఓ మహ్మద్ అజార్ మొహిద్దీన్, కార్యాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు.

గట్టు: మాచర్లలో వ్యవసాయ వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కూలీలకు సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కూలీలతో కలిసి ఎంపీడీఓకు వినతిపత్రాన్ని అందజేశారు.

కొనసాగుతున్న కంది కొనుగోళ్లు

అలంపూర్: ధరల స్థిరీకరణ నిధి ద్వారా కంది పంట కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. అలంపూర్‌చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్ సంస్థ ద్వారా మార్క్‌ఫెడ్ సంస్థ కలుగోట్ల పీఏసీఎస్ అధ్వర్యంలో కంది రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నారు. గతంలో ఉన్నట్లు కాకుండా ధరల స్థిరీకరణ నిధి పథకం ద్వారా బహిరంగ మార్కెట్‌లో రోజువారీగా లభించే ధరలకు అనువుగా కొనుగోళ్లు చేస్తున్నారు. అందులో భాగంగా మార్కెట్ యార్డులో ఐదుగురు రైతులకు చెందిన 88.5 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోళ్లు చేసినట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు గజేందర్‌రెడ్డి తెలిపారు. కొనుగోలు కేంద్రంలో కంది విక్రయించిన రైతులకు క్వింటాల్‌కు రూ.10,235 మద్దతు ధర లభించినట్లు తెలిపారు. గత నెల 24వ తేదీ నుంచి ఈ నెల 1వ తేదీ వరకు 23 మంది రైతులకు చెందిన 317.5 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేశారు. రైతులకు క్వింటాల్ కందికి రూ.9,966 నుంచి రూ.10,177 వరకు మద్దతు ధర లభించింది. ఈ నెల 2వ తేదీన విక్రయించిన రైతులకు క్వింటాల్ మద్దతు ధర రూ.10,235 లభించింది. రైతులు బహిరంగ మార్కెట్‌లో మధ్య దళారులకు ధాన్యం విక్రయించి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని పీఏసీఎస్ అధికారులు కోరారు.



మార్కెట్ యార్డులో కంది కొనుగోళ్లు

ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు చేయాలి

మానవపాడు: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోనే కాన్పులను నిర్వహించాలని డాక్టర్ రిజ్వానా తస్నీర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణులు సమయానికి పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు ప్రతినెల రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు ఇవ్వాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓ సత్యానారాయణ, చంద్రన్న, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రిజ్వానా తస్నీర్

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



విద్యార్థులకు పరీక్ష కిట్‌ను అందజేస్తున్న ఎంపీపీ

గట్టు: పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీపీ విజయ్‌కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎంపీపీ విద్యార్థులతో ముఖాముఖి కార్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమని, ఇక్కడి నుంచే ప్రణాళికా ప్రకారం చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు శ్రమించాలన్నారు. నా బాధ్యతకు విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. పదో తరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5,016 అందజేయనున్నట్లు ఎంపీపీ తెలిపారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ నాయకుడు రామునాయుడు కూడా రూ.5016లను అందజేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఓబులేష్, నీలమ్మ, నల్లన్నగౌడు, బస్వరాజు, రామునాయుడు, మధుసూదన్‌రెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.

ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

శాంతినగర్: ప్రైవేట్ పాఠశాలల బస్సులపై దాడులకు పాల్పడి నష్టపరుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వడ్డేపల్లి, రాజోళి మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల యజమానులు సీఐ శివశంకర్‌గౌడ్‌కు శుక్రవారం ఫిర్యాదుచేశారు. ఆయా గ్రామాల్లోని విద్యార్థులను చేరవేసేందుకు ఏర్పాటు చేసిన బస్సుల అద్దాలు పగలగొట్టడం, ప్రైవేట్ పాఠశాలలకు నష్టం కలిగిస్తున్నారని సీఐతో ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన సీఐ బస్సులు ధ్వసం చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. అద్దాలు పగుల గొడుతున్న వారిని ఎవరైనా చూస్తే సమాచారం ఇవ్వాలని, కఠిన చర్యలు తీసుకుంటామని యాజమాన్యానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వడ్డేపల్లి, రాజోళి మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.



సీఐకు ఫిర్యాదు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యజమానులు

బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐలు

గద్వాల క్రైం: నారాయణపేట జిల్లా మక్తల్ నుంచి బదిలీపై వచ్చిన గద్వాలరూరల్ ఎస్‌ఐగా పర్వతాలు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేసిన ఆనంద్ బదిలీపై మిడ్జిల్‌కు వెళ్లారు. దీంతో కార్యాలయసిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

కేటీదొడ్డి: ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేస్తామని ఎస్‌ఐ శ్రీనివాస్‌రావు అన్నారు. నారాయణపేట జిల్లా వీఆర్ నుంచి కేటీదొడ్డికు బదిలీపై వచ్చిన ఎస్‌ఐగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ వెంకటేష్ బదిలీపై ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

ఎస్‌ఐగా జగదీశ్వర్‌రెడ్డి

రాజోళి: మండల ఎస్‌ఐగా జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఖాదర్ భాషా బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో పెబ్బేర్ పోలీస్‌స్టేషన్నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

ధరూరు ఎస్‌ఐగా విజయ్‌కుమార్

ధరూరు: మండల ఎస్‌ఐగా విజయ్‌కుమార్ రానున్నారు. ప్రస్తుతం ఎస్‌ఐగా పనిచేస్తున్న శివానందం గౌడ్ జడ్చర్లకు బదిలీపై వెళ్తున్నారు. ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ నుంచి విజయ్‌కుమార్ వస్తున్నట్లు సమాచారం.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ తల్లి అనారోగ్యంతో అకాల మరణం చెందింది. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రవి, రుక్మాందర్‌రెడ్డి, రాజ్‌కుమార్ శుక్రవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసి, రూ.7వేల ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట అల్లబకాష్, ఖాజ, సంపత్, భాస్కర్ ఉన్నారు.

సింగిల్‌విండో కార్యాలయం తనిఖీ

అయిజ: సాధారణ తనిఖీల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అభయ్ కుమార్ శుక్రవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయాన్ని సందర్శించారు. పీఏసీఎస్ ద్వారా నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ గోదాం, క్రిమిసంహారక మందుల దుకాణంతోపాటు సూపర్ మార్కెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాట్లాడారు. అయిజ పీఏసీఎస్ 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.37లక్షల ఆదాయాన్ని సాధించగా, 2022-23లో రూ.53లక్షల ఆదాయాన్ని సాధించారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోనే మొదటిసారిగా పీఏసీఎస్ ద్వారా సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారని అభినందించారు. కార్యక్రమంలో డీసీసీబీ గద్వాల బ్రాంచ్ సూపర్‌వైజర్ రవికుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రుణ బకాయిలు సకాలంలో చెల్లించాలి

మల్దకల్: బ్యాంకుల ద్వారా మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణ బకాయిలు సకాలంలో చెల్లించాలని ఏపీఎం సాంబశివుడు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కొత్త సంఘాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు పాత సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా డబ్బులను చెల్లిస్తూ సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీలు జయన్న, రవికుమార్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల సమావేశం



అయిజ: మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ కన్వీనర్ తిరుమల్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా గావ్ చలో ఘర్ చలో గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, జగదీశ్, అన్వేష్, శ్రీనివాస్, రవి, వినోద్, సురేష్, భీమన్న, నాగరాజు, నరేష్, తిరుమలేశ్, రవి, బజారి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



కేటీదొడ్డి: మండలంలోని గంగన్‌పల్లిలో శుక్రవారం జంగిల్‌సాబ్ ఉర్సు సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి యూత్ సభ్యులు హాజరై చేసి ప్రారంభించారు. చిన్నారులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు.

లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలి

మల్దకల్: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రతి నర్సరీలో ప్రభుత్వ లక్ష్యం మేరకు మొక్కలను పెంచి హరితహారం నాటికి సిద్ధం చేయాలని ఎంపీఓ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలోని నర్సరీలను పరిశీలించారు. గతేడాది హరితహారంలో నాటిన మొక్కలకు నీరందించి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఏ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఎర్రవల్లిలో కుంకుమార్చన పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అభిషేకం, కుంకుమార్చన చేశారు. అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తాలోని శివాంజనేయస్వామి ఆలయంలో సాయంత్రం కుంకుమార్చన పూజలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామీణ రోడ్లపై పట్టింపేది?

• రోడ్లను కమ్మేసిన ముళ్ల పొదలు



కంకర తేలిన గుర్రోనిపల్లి వెళ్లే రోడ్డు

ధరూరు: మండలంలోని జీరుబండ, గుర్రోనిపల్లి, కాపులకుంట ఇతర గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యాలు మెరుగు పడలేదు. కారణం ఆ గ్రామాలకు రోడ్లు కూడా వేయకపోవడమే. గ్రామంలో ఏ చిన్న ఆపదొచ్చినా కంగారు పడాల్సిన పరిస్థితి ఉంది. కనీసం ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితి. ప్రభుత్వం ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సులను నడిస్తుందని చెబుతున్నా.. వాస్తవ పరిస్థితి వారంటున్న విధంగా లేదు. ఇంట్లో ఎవరికైనా జ్వరమొచ్చినా జబ్బొచ్చినా మోటారు సైకిళ్లే దిక్కుగా మారాయి. గర్భిణుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. జీరుబండకు చెందిన వారు చింతరేవుల లేదా వామన్‌పల్లికి చేరుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఎటు వెళ్లినా మూడు కి.మీ. దూరం నడిచి రోడ్డు మార్గానికి చేరుకుంటున్నారు. ఇక గర్రోపల్లి గ్రామవాసులు ఎక్కిడికి వెళ్లాలన్నా.. ధరూరు చేరుకోవాల్సిందే. దాదాపు నాలుగైదు కిలోమీటర్లు కాలినడక తప్పడం లేదు. ఇక కాపులకుంట ప్రజలు మాత్రం 3కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయచూరు రోడ్డుకు వెళ్లి తమ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

కాలి నడకే దిక్కు



మా గ్రామం నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నాం. బస్సు, ఇతర వాహనాల సౌకర్యం లేదు. కనీసం ఉదయం సాయంత్రం వేళల్లో అయినా బస్సులు నడిపిస్తే బాగుంటుంది. పిల్లల చదువులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. ఉన్న రోడ్డు కంకర తేలింది. పిల్లల చదువుల కోసం చాలా మంది గద్వాల, ధరూరు వెళ్లి ఉండాల్సి వస్తోంది. – పాండు రంగారెడ్డి, గుర్రోనిపల్లి

ఇబ్బందులు కలగకుండా చూస్తాం

ప్రస్తుతం ఎలాంటి నిధులు లేవు. బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఆయా గ్రామాలకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిస్తాం. నిధులు మంజూరైతే రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. ఆలోపు రాకపోకలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే మాత్రం తప్పకుండా పంచాయతీ ద్వారా మట్టి వేయించే పనులు చేయిస్తాం. – ప్రభాకర్, పీఆర్ ఏఈ, ధరూరు